ప్రజాశక్తి
గురువారం 10 ఏప్రిల్ 2025





అంబేద్కర్‌కు నివాళులు



అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కందుకూరు : బోధిసత్వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి స్మృతుల లో.. ముస్లిం-మైనార్టీ సంఘం పెద్దలు, నాయకులు -కందుకూరు బహుజ నోద్యమనేత కీర్తిశేషులు కట్టా. వెంకటనారాయణ స్మృతులలో ధర్మపత్ని కట్టా వెంకట సుచరిత ఉద్యమ స్ఫూర్తి తో నడుస్తున్న నివాళుల కార్యక్ర మంలో 9వ రోజు నివాళు లర్పించారు.కందుకూరు పట్టణ నడిబొడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఏప్రిల్ 1నుండి 13వ తారీకు వరకు జరుగుతున్న నివాళులు అర్పించు కార్యక్రమం ఏపిడి అసోసియేషన్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ, దమ్మచక్ర ఫౌండేషన్ ఆధ్వర్యం లో 4సంవత్సరాల నుంచి జరుగుతున్నాయి.

ధాన్యం ధరలు ఢమాల్..!

చేతులెత్తేసిన ప్రభుత్వ పెద్దలు -కల్లాల్లో రైతులు పడిగాపులు

గతంలో ఎన్నడూ లేని విధంగా పంట దిగుబడి పెరిగిం ది. అయితే ధాన్యం ధరలు అమాంతం పడిపోయాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ఒక్క గింజ కూడా కొన్న దాఖలాలు లేవు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో నష్టానికి సైతం అమ్ముకొనేందుకు రైతులు సిద్ధమయ్యారు. అయినప్పటికీ కొనే దిక్కులేకపోవడంతో ధాన్యం రాశులు కల్లాల్లోనే నిలిచిపోయాయి. ఓవైపు వర్ష వాతావరణం భయపెడుతుంటే, ధరలులేక మరో వైపు కల్లాల్లో ధాన్యాన్ని కాపాడుకోలేక అన్నదాతలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి



కొనే దిక్కు లేక కల్లాల్లోనే ఉన్నాన్యం రాశులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రబీ సీజన్ను పురస్కరించుకుని మండలంలో దాదాపుగా 20 నుంచి 25 వేల ఎకరా ల్లో రైతులు వరి సాగు చేశారు. ఎకరాకు మూడున్నర నుంచి 4 పుట్లు పండే పొలాల్లోనూ ఈ ఏడాది 4.నుంచి 5.పుట్ల వరకు దిగుబడి రావడం గమనా ర్హం. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు ధా న్యం కొనుగోలు చేసిన దాఖలాలు రాష్ట్ర వ్యాప్తంగా లేవన్న సంగతి బహిరంగ రహస్యం. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల ప్రకారం బీపీటీ పుట్టి రూ. 17,500 కెఎం ఎం రూ. 18,500, ఆర్ఆర్ రూ. 19,000, 1010 రకం రూ. 18,000 అయితే ఈ సీజన్లో రైతులు 1010 రకం ధాన్యాన్ని పెద్దగా వేయలేదు. ప్రభుత్వం ధా న్యాన్ని కొనుగోలు చేయక పోవడంతో ఇదే అదనుగా భావించి దళారులు, రైస్ మిల్లర్లు రంగప్రవేశం చేశారు. దళారులు పుట్టిపై రూ. 2 వేల నుంచి రూ. 2,500 ధరల ను తగ్గించి నుంచి కొనుగోలు చేస్తూ తమను దోచుకొం టున్నారని రైతులు వాపోతున్నారు. తేమ సా కుతోనూ రైతుల కష్టాన్ని రైసు మిల్లర్లు, మధ్య దళారులు దోచుకుంటున్నారు.

హైటెక్ మోసానికి రంగం సిద్ధం

పెరిగిన దిగుబడి రైసు మిల్లర్లు, మధ్య దళారీలు హైటెక్ మోసానికి తెర లేపుతున్నట్లు సమాచారం. ధాన్యం దిగు బడి పెరగడంతో ధాన్యం వద్దంటూ రైసు మిల్లర్లు తెగేసి చెబుతున్నారు. మరోవైపు దళ్లారులు సైతం ధాన్యాన్ని కొనడం లేదు. ఈ నేపథ్యంలో రైతులకు దిక్కుతోచడం లేదు.

విధిలేని పరిస్థితిల్లో ధాన్యం కొనండంటూ రైతులు రైసు మిల్లర్లు, ధాన్యం దళ్లారుల వెంటపడు తు న్నారు. అయినా కనికరం కలగక పోవడం విచారకరం. ఈ నేపథ్యంలో రైతులు ఇల్లు, వాకిలి వదిలేసి కళ్లాల్లో వున్న ధాన్యం రాశుల వద్ద కాచుక్కుర్చొవలసిన దుస్థితి దాపురించింది. ఓ వైపు కొనుగోలు గాని ధాన్యం, మరో వైపు మారుతున్న వాతా వరణం వెరసి రైతులు తీవ్ర అ లజడికి గురౌతున్నారు.

గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాల్సిందే..!

సిపిఎం ఆధ్వర్యంలో నిరసనలు



21వ డివిజన్‌లో

ప్రజాశక్తి -నెల్లూరు

గృహ వినియోగం కోసం వాడే ఎల్‌పిజి సిలిండర్‌పై రూ.50 పెంచుతూ మోడీ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం గ్యాస్ , పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని కోరుతూ 21 వ డివిజన్ పరిధిలోని ఉమ్మారెడ్డి గుంట సెంటర్ లో సిపిఎం 21 వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రం పెంచిన ధర పెంపు నిర్ణయం తో ప్రజల పై భారం పడుతుందన్నారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పిఎంయువై) కింద సబ్సిడీ పొందు తున్న లబ్దిదారులు,. "పిఎంయువై లబ్ధిదారులకు సిలిండర్‌పై ధర రూ.500 నుంచి రూ.550కు ఇతర వినియోగదారులకు రూ.803 నుంచి రూ.853కు గ్యాస్ ధర పెంచడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే గ్యాస్ ధర పెంపు నిర్ణయం ఉపసంహరించుకోవాలన్నారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యుడు శ్రీ పోతురాజు శ్రీనివాసులు మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం గ్యాస్ ధర పెంపు నిర్ణయం ఉపసంహ రించుకోవాలన్నారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి రఘు రామయ్య,. 21 శాఖ కార్యదర్శి శ్రీనివాసులు, శాఖ కార్యదర్శి రత్నం మాట్లాడారు. మణి, గోపి, ఆటో కార్మికులు, భవననిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కార్పొరేట్ సంస్థలకు లబ్ధిచేకూరేలా ప్రభుత్వ విధానాలున్నాయని, ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, కమిటీ సభ్యులు మారుబో యిన రాజా హెచ్చరించారు. గృహ వినియోగం కోసం వాడే ఎల్‌పిజి సిలిండర్ పై రూ.50 మేర పెంచి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించా లని కోరుతూ టిపి గూడూరు మండలం ఇస్కపాలెం శా ఖ కార్యదర్శి బండి శౌరి, పేడూరు శాఖ ఆధ్వర్యంలో బు ధవారం కొలిదిబ్బ గ్రామంలో నిరసన చేపట్టారు. లక్ష్మయ్య, రాజా మాట్లాడుతూ ధర పెంపు నిర్ణయంతో ప్రజలపై భారం పెనుభారం పడిం దన్నారు. వెంటనే పెంచిన సిలిండర్ ధరని వెంటనే వెనక్కి తీసుకోనీ, అలాగే పెట్రో ల్, డీజిల్ ధరలు కూడా తగ్గించాలని డిమాండ్ చేశారు. మోచర్ల రాదయ్య, కందిపాటి రమణ మ్మ, జానకి, ఎంబెటి సునీల్, ఇంగిలాల చిన్నస్వామి, ఈదూరు సూర్య నారాయణ, నెల్లిపూడి మణి, ఇంగిలాల పెంచలయ్య, దామవరపు మస్తాన్, ఇంగిలాల వేణు, క త్తి గురవయ్య, కత్తి సుబ్బయ్య, బొచ్చు చిన్నయ్య, కావే టి నాగరాజు, బల్లి శరత్ ఉన్నారు.



తోటపల్లి గూడూరులో..



పార్కులో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న కమిషనర్

నెల్లూరు బ్యారేజ్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం : కమిషనర్

ప్రజాశక్తి -నెల్లూరు : పెన్నా నదిపై నిర్మించిన నెల్లూరు బ్యారేజ్ పరిసర ప్రాంతాలలో సుందరమైన పచ్చదనాన్ని పెంపొందించి, ఆహ్లాదకరమైన వాతావరణంతో పర్యాటకులను ఆకర్షించే కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ తెలియజేశారు.పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 52వ డివిజన్ రంగనాయకులపేట రైలు వీధి, పెద్ద తోట, గోపురం వీధి, యాదవ వీధి, ఆనకట్ట వీధి, తిక్కన పార్కు, నెల్లూరు బ్యారేజ్ తదితర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నెల్లూరు బ్యారేజ్ ను సందర్శించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు ఆసక్తి చూపుతున్నారని, బ్యారేజ్ పరిసర ప్రాంతాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్ది మౌలిక వసతులను కల్పించనున్నామని వెల్లడించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులు రహంతుజానీ,ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా ఉన్నారు.

అగ్ని ప్రమాద బాధిత చిన్నారులు త్వరగా కోలుకోవాలి : జనసేన

ప్రజాశక్తి-ఉలవపాడు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు జనసేన అధినేత పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ తోటి చిన్నారులు త్వరగా కోలుకోవాలని కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ల భాస్కర్ రావు ఆదేశాల మేరకు ఉలవపాడు లోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో బుధవారం స్థానిక జనసేన నాయకులు పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక మండల జనసేన నాయకులు వక్కలగడ్డ మణికంఠ కుమార్ మాట్లాడుతూ సింగపూర్ అగ్ని ప్రమాదం లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్, తోటి చిన్నారులు చిక్కుకోవడం బాధాకరం. ఆ చిన్నారులు త్వరగా కోలుకోవాలని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చిలకా ప్రసా

సహకార ఉద్యమం కేంద్రీకృతం

నాబార్డు డిడిఎం పి. బాబు



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : సహకార ఉద్యమాన్ని ప్రజాకేంద్రీకతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సహకార శాఖకు అనుగుణంగా పలు నూతన కార్యక్రమాలను అమలు చేస్తోందని నాబార్డు డిడిఎం పి. బాబు వెల్లడించారు. బుధవారం ఆయన తోటపల్లి గూడూరు మండలం పేడూరు పిఎసిఎస్‌ను సందర్శిం చారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ సహకార ఉద్యమాన్ని ప్రజాకేంద్రీకతం చేయడానికి కేంద్ర ప్రభు త్వ సహకార శాఖకు అనుగుణంగా వివిధ కొత్త కార్యక్ర మాలను అమలు చేయడానికి ప్రాధాన్యత ఇస్తోంద న్నా రు. ఈ మేరకు పిఎసిఎస్ మరియు లాంపీసిఎస్ లను బహుళార్ధసాధకంగా మార్చడానికి నమూనా ఉప-చట్టా లను ప్రవేశపెట్టడం, కంప్యూటరీకరణ ద్వారా పిఏసిఎస్ ను శుభ్రపరచడం మరియు బలోపేతం చేయడం, ఎరు వులు మరియు విత్తనాల సరఫరా, ప్రజా ఔషధ కేంద్రా లు మరియు సాధారణ సేవా కేంద్రాల ఏర్పాటు, వ్యవ సాయ సేవా కేంద్రాల ఏర్పాటు, విని యోగదారుల దుకా ణాల ఏర్పాటు, శాస్త్రీయ పద్ధతిలో ధాన్యం నిల్వ కేంద్రా ల ఏర్పాటు తదితర ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్ట డం జరుగుతుందని ఆయన తెలిపారు. మోడల్ ప్యాక్ లు వన్-స్టాప్ షాప్ లాగా పనిచేస్తాయని, అంటే వ్యవ సాయానికి సంబంధించిన అన్ని రకాల సౌకర్యాలు ఒకే పైకప్పు క్రింద లభిస్తాయని బాబు చెప్పారు. మోడల్ పి ఏసిఎస్, సహకార సంఘాలను బలోపేతం చేయడమే ఎంపిఏసిఎస్ ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యమని బాబు పే ర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి మూడు గ్రామ పంచా యతీ లకు ఒక ఎంపిఏసిఎస్ ఏర్పాటు నిర్ణయాన్ని పుర స్కరించుకొని బాబు పేడూరు పి.ఎ.సి.స్ ను సందర్శిం చారని ఈ మేరకు సంఘ పరిధిలోని గ్రామ పంచాయతీ లు మరియు సంఘం యొక్క సమాచారాన్ని సేకరించి నట్లు పిఏసిఎస్ సిఇఒ రమణమూర్తి తెలిపారు.

13న సమైక్యత శంఖారావం

జయప్రదం చేయాలని ఆవాజ్, ఇన్సాఫ్ పిలుపు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి -నెల్లూరు : ఈనెల 13వ తేదీ విజయవాడలోని సిద్ధార్థ కళాశాలలో జరగనున్న సమైక్యత శంఖారావ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ అజీజ్ కోరారు. బుధవారం బాలాజీ నగర్ లోని డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్లో గల ఆవాజ్ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించాచరు. ఈ సందర్భంగా సమైక్యత శంఖారావం పోస్టర్లను ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ దేశంలో మైనారి టీలపై దాడులు ఎక్కువ అవుతున్నాయని వాటిని అరికట్టా ల్సిన ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయన్నారు. సోషల్ మీడియాలో మైనారిటీ వర్గం వారిని కించ పరుస్తూ లేని పోని అపోహలను సష్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టి స్తున్నారన్నారు. ప్రభుత్వం అటువంటి వాటిని అరికట్టా ల్సిన అవసరం ఉందన్నారు. దేశానికి స్వతంత్రం కోసం పోరాటం చేసినప్పుడు ఎవరు కూడా కులాలు మతాలు చూడలేదన్నారు.కుల మతాలకు అతీతంగానే స్వతంత్ర పోరాటం జరిగిందన్నారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగంలో ఉన్న హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందన్నారు. లౌకిక విలువలు కలిగిన ప్రతి ఒక్కరు కూడా 13వ తేదీ సదస్సులో పాల్గొని లౌకిక భారతాన్ని కాపాడుకోవా లన్నారు. రాజ్యసభ సభ్యులు ఇమ్రాన్ ప్రతాప్ గది తో పాటు ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ రాష్ట్ర రాజకీయ నేతలు పలువులు పాల్గొంటారని తెలిపారు. ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రవూఫ్, మహమ్మద్ సర్దార్ అహ్మద్, ఆవాజ్ సభ్యులు సిరాజ్, ఇన్సాఫ్ సభ్యులు షాజహాన్ ఉన్నారు.

పారిశుధ్య నిర్వహణపై సమీక్ష

నెల్లూరు: నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. సూర్యతేజ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా శానిటేషన్ సిబ్బందితో బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు శానిటేషన్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశం లో నెల్లూరు నగరం లో వారంలోపు పారిశుద్ధ్యం లో మార్పు కనపడాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. అదనపు కమిషనర్ వై ఓ నందన్, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య ఉన్నారు

టిఆర్ఆర్ కళాశాలకు విర్కో ఫౌండేషన్ భారీ వితరణ

ప్రజాశక్తి-కందుకూరు

వెనకబడిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తున్న విర్కో ఫౌండేషన్ చైర్మన్ నారాయణరెడ్డి టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరుకు 15 హెచ్‌పి డెస్క్ టాప్ కంప్యూటర్లను డొనేట్ చేశారు. విద్యార్థుల అభివృద్ధి కోసం వీటిని వాడాలని వారు సూచించారు. సమాజంలోని మూడు రంగాలలో ఆరోగ్యం, విద్య ,మౌలిక సదుపాయాల కల్పన విషయాలలో ప్రగతిని సాధించడానికి గాను ఈ సంస్థ ఆంధ్ర - తెలంగాణ రాష్ట్రాలలో కృషి చేస్తోంది. కేన్సర్ బారిన పడుతున్న తక్కువ ఆదాయ కుటుంబాల పిల్లలకు, వారి కుటుంబాలకు రవాణా సదుపాయం, ఆహారం, వసతి సౌకర్యాలతో కూడిన వైద్యాన్ని అందించే బృహత్తర ప్రాజెక్టును నిర్వహిస్తోంది. ఒక్క 2023 వ సంవత్సరంలోనే 287 మంది పిల్లలకు కీమోథెరపీ అందించడం జరిగింది. ఇక్కడ అన్ని రకాల కేన్సర్ పేషెంట్లకు మంచి వైద్యం అందిస్తున్నారు. ఇక్కడ ట్రీట్‌మెంట్ తీసుకున్న చాలా మంది పిల్లలు కోలుకొని చక్కగా పాఠశాలకు వెళ్లడం జరుగుతుంది. .మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలో దీర్ఘకాలిక కిడ్నీ సమస్యలు ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో, మహవీర్ హాస్పిటల్ వారి సహకారంతో జడ్చర్ల, హైదరాబాద్ లోని ఏరియా హాస్పిటల్స్ లో డయాలసిస్ సెంటర్స్ ఏర్పాటు చేయడం, వంటి ఎన్నో సేవలను ఈ సంస్థ అందిస్తుంది. 2023వ సంవత్సరంలో 1566 డయాలసిస్ లు, ఈ సెంటర్స్‌లో నిర్వహించబడ్డాయి. వారి జీవితాల్ని నిలబెట్టడమే కాక ఆ పేషెంట్స్‌కి కావలసిన అన్ని సదుపాయాలను వారు ఏర్పాటు చేస్తూ, పూర్తి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తున్నారు.వీర్కో ఫౌండేషన్ అందిస్తున్న మరొక అద్భుతమైన కార్యక్రమం స్కాలర్‌షిప్ ప్రోగ్రాం. కాలేజీ విద్యార్థులకు, పదవ తరగతిలో మంచి గ్రేడ్ లో



పాస్ అయిన పిల్లలకు స్కాలర్‌షిప్స్ అందిస్తూ వారిని ఉన్నత విద్యకు ప్రోత్సహించడం జరుగుతోంది. కార్యక్రమంలో భాగంగా పిల్లలకి ఏడాదికి 15000 రూపాయలు అందిస్తోం.కంప్యూటర్లు ఫౌండేషన్ అందించడం చాలా సంతోషంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలో విద్యార్థినీ విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందిం చడానికి ఈ సహాయం చేసినట్లు ఆ ఫౌండేషన్ తెలియజేసింది. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ హార్దిక సాయం (వితరణ) అందిం చడంలో తోడ్పాటు అందించినవారు నారాయణ రెడ్డి మిత్రులు శ్రీ కొండేపి శ్రీరామ చంద్ర రావు. వారు గతంలో కళాశాలకు హార్దిక, ఆర్థిక సాయం అందించిన రిటైర్డ్ హెడ్మాస్టర్ శ్రీ ఇప్పగుంట మల్లికార్జున రావు శిష్యులు. ఈ సౌకర్యాలను కళాశాల విద్యార్థినీ విద్యార్థుల నైపుణ్యాల మెరుగు దలకు మరింత సమర్థవంతంగా వినియోగిం చుకుంటామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ తెలిపారు.

నగర సమగ్రాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగర సమగ్ర అభివద్దే ధ్యేయంగా పనిచేస్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.బుధవారం 44 వ డివిజన్ లోని పునరుద్ధరించిన మహబూబ్ ఖాన్ పార్కును మంత్రి నారాయణ ప్రారంభించారు. కలెక్టరేట్ పరిసర ప్రాంతాల చిన్నారులు తోడు రాగా పార్క్ అంతటా కలియతిరిగి చిన్నారుల ఆనందంలో మంత్రి భాగస్వాములయ్యారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో దాదాపు 100 పార్కులను అభివద్ధి చేశామని అయితే ఆ తర్వాత ప్రభుత్వం వాటి కనీస నిర్వహణ చేపట్టకపోవడంతో ఆట వస్తువులు పాడైపోయి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయన్నారు.. అభివృద్ధి చేసిన పార్కులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, పార్కుల సక్రమ నిర్వహణకు వాచ్ మెన్ ను సైతం నియమిస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ ఉన్నారు.

పెండింగ్ బిల్లులు సిద్ధం

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో డ్వామా, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి పెండింగ్ బిల్లుల వివరాలు పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి కలెక్టర్ అధికారులతో సమావేశమయ్యారు. 2017-18, 2018-19 కాలంలో డ్వామా ఆధ్వర్యంలో చేపట్టిన ఉపాధిహామీ, ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు ఇరిగేషన్ కాంక్రీటు పనులు, చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు, బిల్లుల అప్‌లోడ్‌లో సాంకేతిక సమస్యలు మొదల్కైన అంశాలపై కలెక్టర్, ఎమ్మెల్సీ అధికారులతో చర్చించారు. ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, సోమశిల ఎస్ఇ వెంకటరమణారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్‌కుమార్, డ్వామా పీడీ గంగాభవాని, ఈఈలు నాగరాజు, మల్లికార్జున ఐ. శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, డిఇ కె. సుధాకర్ ఉన్నారు.

మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్య శాఖ ఆధ్వర్యంలో వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకట రమణ తెలిపారు. జిల్లాలో అవసరమైన మండలాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించేందుకు రూ.214.41 లక్షలతో సమ్మర్ కంటినజెన్సీ యాక్షన్ ప్లాన్ ను ఇప్పటికే ప్రభుత్వానికి సమర్పించామన్నారు. జిల్లాలో 2085 గ్రామీణ ఆవాసాలు ఉన్నాయని, వాటిలోని గ్రామీణ జనాభా 17.93 లక్షలు మందికి వివిధ పథకాల ద్వారా త్రాగు నీటి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.

కాకాణి బెయిల్ పిటీషన్ కొట్టివేత

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాజీమంత్రి వైసిపి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. మైనింగ్ కేసుపై తనకు బెయిల్ మంజూరు చేయాలని ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఇప్పటికీ మూడుసార్లు విచారణ వాయిదా వేసిన హైకోర్టు బుధవారం ఆయన బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.దీంతో కాకాణి పరిస్థితి ఆయోమయంగా తయారైంది. అక్రమ మైనింగ్ కేసులో పోలీసులు ఆయనపై 15రోజుల క్రితం కేసు నమోదుచేశారు. అటు తర్వాత ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదైంది. పది రోజుల నుంచి హైకోర్టులో బెయిల్ కోసం కాకాణి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. హైకోర్టులో బెయిల్ పిటిషన్ కొట్టివేయడంతో కాకాణి పోలీసుల వద్ద హాజరు కావాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో ఆయన జైలుకు పోవడం ఖాయంగా కనిపిస్తోంది.



కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ మంత్రి

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -గుడ్లూరు

గుడ్లూరులోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతత్వ అభియాన్ సురక్ష యోజన పథకం కింద 28 మంది గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలను ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ సాయి ప్రియాంక బుధవారం నిర్వహించారు. రక్తహీనత ఉన్న గర్భవతులను గుర్తించి వారికి కాల్షియం టాబ్లెట్లు అందజేశారు స్థానిక అంగన్వాడి కేంద్రాల్లో దొరికే పౌష్టికాహారం గర్భవతులు తప్పనిసరిగా ప్రతిరోజు సేవించాలన్నారు ప్రతి ఒక్కరూ కాన్పులు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలోని చేయించుకోవాలని డాక్టర్ సాయి ప్రియాంక విజ్ఞప్తి చేశారు. అనంతరం గర్భిణులు, మహిళలకు అరటి పండ్లు, వేరుశనగ ముద్దలు మజ్జిగ అందజేశారు. ఎఎన్ఎంలు హెల్త్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

కల్లబొల్లి మాటలు నమ్మొద్దు..

ప్రజాశక్తి-ఉలవపాడు


సోలార్ భారత్ పెట్రోలియం పరిశ్రమల పేరుతో అభివృద్ధి జరుగుతుందని ఉద్యోగ అవకాశాలు వస్తాయని కల్లబొల్లి మాటలు చెబుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చర్యలను 139 బీసీ కులాలు జెఎసి రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటన లో ఖండించారు. అభివృద్ధి పేరుతో ప్రజల జీవితాలతో ఆడుకోవద్దని ప్రజలను రోగాల పాలు చేయొద్దని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునరా ఆలోచన చేసి భారీ పరిశ్రమలను కరేడు నుండి ఆనుమడుగు సారాయిపాలెం వరకు ఎక్కడ కూడా నిర్మాణం చేయవద్దు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. గతంలో రామాయపట్నం ఓడరేవు కోసం భూమి ఇచ్చిన రైతులకు నేటికీ పరిహారం అందక కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని అలాగే ఎన్నో సంవత్సరాల నుండి పోలవరం ప్రాజెక్టు భూమి ఇచ్చిన రైతులు నేటికీ డబ్బులు కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని శ్రీనివాస్ ప్రస్తావించారు.

విఆర్ స్కూల్లో ఉత్తమ విద్య

ప్రజాశక్తి -నెల్లూరు : మంత్రి నారాయణణ ఆలోచనల మేరకు నగరంలోని వి.ఆర్. స్కూల్‌ను పునః ప్రారంభించి నిరుపేదలైన చిన్నారులకు కార్పొ రేట్ స్థాయిలో ఉచితంగా విద్యా వసతులను కల్పించనున్నట్లు కమిషనర్ సూర్య తేజ తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వి.ఆర్. తరగతి గదుల నిర్మాణం పనులు పూర్తికావస్తున్నాయని, ఇప్పటివరకు ఏడు తరగతి గదులను డిజిటల్ క్లాస్ రూములుగా సిద్ధం చేశామని తెలిపారు. నర్సరీ నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభి స్తున్నట్లు తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో విద్యార్థులకు విద్యాబోధన తో పాటు అల్పాహారం, స్నాక్స్, భోజన వసతి, దుస్తులు, పుస్తకాలు అన్ని ఉచితంగా అందించనున్నట్లు కమిషనర్ తెలిపారు. విద్యతోనే ఉన్నతమైన భవిష్యత్తు అన్న ఆలోచనతో చేస్తున్న ప్రయత్నంలో ఈ విద్యా సంవత్సరంలో 840 మంది చిన్నారులకు అడ్మిషన్ కల్పించనున్నామన్నారు.

గ్యాస్ ధరలు తగ్గించాలి : ఐద్వా

ప్రజాశక్తి -గుడ్లూరు : పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని ఐద్వా గుడ్లూరు కమిటీ కోశాధికారి సుంకర విజయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుడ్లూరులోని కొప్పోలు నారాయణ హాల్లో ఐద్వా మండల కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లా డుతూ గ్యాస్ ధర ఉన్నఫలంగా రూ. 50 రూపా యలు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలపై బారాలు మోపడంతో ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళల కోసం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో కోటమ్మ మల్లేశ్వరి గుత్తి జ్యోతి సుప్రజ తులసి ఉన్నారు.



మాట్లాడుతున్న ఐద్వా నాయకులు

రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి



ప్రజాశక్తి-కోవూరు : జిల్లాలోని అన్ని మండల పరిషత్ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని జిల్లా పరిషత్ సిఇఒ విద్యారమ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మండల పరిషత్ కార్యాలయంలో 55 రిజిస్టర్లు తప్పక ఉండాలన్నారు. అదేవిధంగా ప్రతి మండలంలో ఆ మండలానికి సంబంధించిన మ్యాప్, పాఠశాలల మ్యాప్ తప్పనిసరిగా ఏర్పాటు చేసి ఉండాలన్నారు. ప్రతి మండల పరిషత్ కార్యాలయాన్ని ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకునేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా రికార్డు రూమ్ కూడా పక్కాగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఉద్యోగి వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. కోవూరు మండల పరిషత్ కార్యాలయాన్ని క్లీన్ అండ్ గ్రీన్లో పరిశుభ్రంగా ఉంచుకోవడం పట్ల ఎంపీడీఓ, కార్యాలయ పర్యవేక్షకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తి నిరంతరం ఉండేలా తగు చొరవ తీసుకో వాలన్నారు. అదేవిధంగా ప్రతి నెలా మూడవ శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయంలో ఏర్పాటు చేసిన మ్యాప్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి, ఇఒపిఆర్‌డి శ్రీనివాసులు, కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి పనులు ప్రారంభం



పజాశక్తి-కలిగిరి : మండలంలోని గంగిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని గంగిరెడ్డిపాలెం బట్టువారి పాలెం గ్రామాలకు మధ్య ఉండే వాగు వర్షాకాలంలో పొంగిపొర్లుతున్న పరిస్థితి. ఆ వాగు పొంగితే బట్టువారిపాలెం గంగిరెడ్డిపాలెం మధ్య రాకపోకలు అంతరాయం ఏర్పడుతుంది. ఈ విషయాన్ని ఇప్పటివరకు ఎంతోమంది అధికారులకు, నాయకులకు తెలిపిన ఫలితం లేకపోయింది. గత ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఆ గ్రామాన్ని సందర్శించిన ప్రస్తుత ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు గ్రామస్తులు సమస్యను విన్నవించారు. అధికారంలోకొస్తే తప్పక బ్రిడ్జిని ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇవ్వడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. అప్పుడు ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలుపర్చిన ఎమ్మెల్యే అంటూ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అటు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, ఇటు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ డిఇ విశ్వేశ్వరావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రసాద్‌లు ఆ వాగును పరిశీలించారు. బ్రిడ్జి ఏర్పాటుకు కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా గంగిరెడ్డిపాలెం పంచాయతీ సర్పంచ్ సూరేపల్లి మాధవ మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు సమస్యను తెలియజేయడం జరిగిందని సత్వరమే ఆయన స్పందించి, సమస్యను పరిష్కరించేందుకు అధికారులతో రాగానే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామస్తుల తరఫున ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కుట్టు మిషన్ వితరణ



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం కచ్చేరిమిట్ట నివాసులు అజాద్ హింద్ ఫౌజ్ సైనికుడు ఆళహరి రామయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు ఆళహరి రామకృష్ణ కావలి పట్టణం తుఫాన్ నగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఉచితంగా కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళల్లో ఒకరైన జి.గీత అనే నిరుపేద మహిళకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టుమిషన్‌ను అందజేశారు. అనంతరం సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు, కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళలకు అన్నదానం చేయడం చేశారు. కార్యక్రమంలో దాత ఆళహరి రామకృష్ణ, దగదర్తి మండలం, ఉలవపాళ్ళ గ్రామ నివాసి పోలిశెట్టి శ్రీనివాసులు, [illegible] ఎం వి ప్రసాద రావు, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలిశెట్టి శ్రీనివాసులు, ఎం వి ఎన్ ప్రసాద రావులు మాట్లాడుతూ [illegible] పేద మహిళకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషను వితరణ చేయడమే కాకుండా అన్నదానం చేయడం గొప్ప విషయమని తెలిపారు. ఈ సందర్భంగా ఆళహరి రామకృష్ణను అభినందించారు. ఆళహరి రామకృష్ణ కరోనా సమయంలో అనేక మందికి సంయుక్త సేవాసంస్థ ద్వారా సేవలు అందించారని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు సేవలందిస్తూ ఉండటం నేటి యువతరానికి వీరు అందిస్తున్న సేవలు ఆదర్శమని తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ పేద మహిళకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషను వితరణ చేయడమే కాకుండా అన్నదానం చేసిన ఆళహరి రామకృష్ణకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

పౌష్టికాహార మాసోత్సవాలు



ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని యాదవ వీధి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం 7వ జాతీయ పౌష్టికాహార మాసోత్సవాలను సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ సునీత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య భద్రతపై ప్రతిఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. గర్భస్థ దశ నుంచి రెండు సంవత్సరాల వరకు మాతా శిశు సంరక్షణపై శ్రద్ధ వహించడం, పిల్లల్లో నెలకొన్న పోషకాహార లోపాల నివారణ, కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమాలు, లబ్ధిదారులు స్వయంగా పోషణ ట్రాక్టర్‌లో పేర్లు నమోదు చేసుకునే విధానాలపై గర్భిణీలు, బాలింతలు, తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే ప్రతిరోజు చేపట్టే కార్యక్రమాల వివరాలను పోషణ పక్వాడ్ డాష్ బోర్డులో అప్లోడ్ చేయాలన్నారు. సూపర్వైజర్ టి.తేజస్విని, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎం చాంద్ బేగం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సీడీపీఓ జ్యోతి అన్నారు. కోవూరులోని సత్రం వీధిలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు, బాలింతలకు పోష కాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులకు, పౌష్టికా హార లోపం ఉంటే కాన్పులు కూడా కష్టమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారంతో పాటు ఆకుకూరలు, పాలు, గుడ్లు సమపాళ్లలో తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధిక, అంగన్వాడీ కార్యకర్త, బిందు, ఎఎన్ఎం గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఏ చొరవతో నగదు చెల్లింపులు



ప్రజాశక్తి-విడవలూరు : ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేక చొరవ కారణంగానే వరి ధాన్యం విక్రయించిన 24గంటలలో ప్రభుత్వం రైతులకు నగదు చెల్లింపులు జరిగాయని కోవూరు నియోజకవర్గ రైతులు పేర్కొన్నారు. విడవలూరు మండల కేంద్రంలో రైతులు, రైతుసంఘం నాయకులు ఎంఎల్ఏ ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మాతూరు శ్రీనివాసులు రెడ్డి, పోలిరెడ్డి అశోక్‌రెడ్డి, బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, మడపర్తి చంద్రమోహన్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రైతులు కలక్టరేట్ వద్ద ధర్నాలు చేస్తే గానీ ధాన్యం డబ్బుల వచ్చేవి కావన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో 24 గంటలలోనే ధాన్యం అమ్మిన డబ్బులు రైతుల ఖాతాలో జమ అవడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఇందంతా కోవూరు ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చొరవ కారణంగానే సాధ్యమైందన్నారు. సమావేశంలో గునపాటి వరదారెడ్డి, మల్లికార్జున రెడ్డి, మాతూరు ప్రభాకర్ రెడ్డి, గోపి, మడపర్తి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

15న గాదెలదిన్నెలో ఆధార్ క్యాంపు

ప్రజాశక్తి-విడవలూరు : మండలంలోనిగాదెలదిన్నె గ్రామ సచివాలయంలో 15వ తేదీన ఆధార్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ నగేష్ కుమారి తెలిపారు. గ్రామస్తులు ఆధార్లోని పొరపాట్లను సవరించుకోవాలని తెలిపారు. కావున ప్రజలందరూ ముఖ్యంగా పాఠశాల, అంగన్‌వాడీ పిల్లలు ఆధార్ నమోదు, ఫోన్ నెంబర్ లింకింగ్, చిరునామా మార్పులు, వేలుముద్రలు అప్డేట్ చేసుకొని సేవలను వినియోగించుకోవాలని కోరుతున్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-సంగం : స్థానిక శ్రీ కామాక్షీదేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి అమ్మవార్లకు సింహ వాహనసేవ ఘనంగా జరిగింది. అర్చకులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి సింహ వాహనంపై కొలువుదీర్చారు. భక్తులకు సింహవాహనంపై స్వామివారు దర్శనమిచ్చారు. అనంతరం మంగళవాయిద్యాల మధ్య స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం వైభవంగా సాగింది. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని.. నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమానికి బలిజ సంఘం వారు ఉభయకర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గునుపూడి గిరి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

మృతదేహంతో గిరిజనుల నిరసన

- అధికారుల చొరవతో శ్మశాన సమస్యకు పరిష్కారం



నిరసన చేపడుతున్న గిరిజనులు

ప్రజాశక్తి-కోవూరు

మనిషి ఆఖరి మజిలీ అయిన శ్మశానం సక్రమంగా లేకపోవడంతో గిరిజనుల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. గతంలో కాలువ గట్లపై శవాలను విధి లేని పరిస్థితుల్లో పూడ్చుకునేవారు. ఈ నేపథ్యంలో కాలువకు లైనింగ్ ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతంలో కావాల్సిన స్థలం ఏర్పాటైంది. ఈ మేరకు ఆ స్థలంలో మృతదేహాన్ని పూడ్చేందుకు గిరిజనులు చొరవ తీసుకోగా ఆ ప్రాంతంలో ఉన్న రైతులు, లేఅవుట్లోని ప్రజలు పెద్దఎత్తున ఆ ప్రాంతానికి చేరుకుని మృతదేహాలను ఆ ప్రాంతంలో పూడ్చ వద్దంటూ నిరసనలు వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి కోవూరు పంచాయతీ పరిధిలోని నందలగుంట గిరిజన కాలనీలో బుధవారం చోటు చేసుకుంది. ఈ కాలనీకి చెందిన ఏ. పెంచలయ్య (72) బుధవారం మృతి చెందాడు. ఈ మేరకు యథావిధిగా ఆ ఖాళీ ప్రాంతంలో మృతదేహాన్ని పూడ్చేందుకు గిరిజనులు రాగా అప్పటికే ఆ ప్రాంతానికి చేరుకున్న రైతులు, కాలనీవాసులు శవాన్ని ఆ ప్రాంతంలో పూడ్చవద్దంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి, ఎస్‌ఐ రంగనాథ్ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని ఈ ప్రాంతంలో మృతదేహాన్ని ప్రస్తుతం పూడ్చేందుకు వీల్లేదని, ఈ స్థలం కోసం కోవూరు తహశీల్దార్ ద్వారా కలెక్టర్‌కు తగు సమాచారం వెళ్లింది. కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాత మాత్రమే ఇక్కడ ఏ కార్యక్రమాలు అయినా చేసుకోవచ్చని ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ నాజర్ గిరిజనులకు ఎంత నచ్చజెప్పినా వారు విన్న దాఖలాలు లేవు. దాంతో వారు ప్రాంతంలోనే మృతదేహాన్ని పెట్టుకుని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అక్కడే నిరసన వ్యక్తం చేశారు. సమయస్ఫూర్తితో, వ్యవహరించిన అధికారులు ఈ మేరకు సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ నిర్మలానందబాబా హుటా హుటిన ఆ ప్రాంతానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన యానాది సంఘం రాష్ట్ర నాయకుడు కె సి పెంచలయ్య, ఆ ప్రాంత గిరిజనులతో సిఐ, ఎస్‌ఐ, వివిధ పార్టీ నాయకులతో చర్చలు జరిపినా వారు ససేమీరా అన్నారు. ఈ ప్రాంతంలో శ్మశానం ఏర్పాటుకు కలెక్టర్‌కు తగు సమాచారం వెళ్లిందని, అక్కడి నుంచి లిఖిత పూర్వకంగా వచ్చిన తర్వాతే ఈ ప్రాంతంలో యథావిధిగా కార్యక్రమాలు చేసుకోవచ్చని, అప్పటివరకు ఎటువంటి కార్యక్రమాలు చేయకూడదని అధికారులు గిరిజనులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఎట్టకేలకు గిరిజనులు అధికారులు ఇచ్చిన సూచనలతో మృతదేహాన్ని అక్కడి నుంచి కోవూరు శ్మశాన వాటికకు వాహనంలో తరలించేలా తగు ఏర్పాట్లు చేసుకున్నారు. మొత్తమ్మీద సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడంతో పోలీసులు, అటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఇంతా మల్లారెడ్డి, అశోక్‌కుమార్, శ్రీధర్, అనూప్‌రెడ్డి, శ్రీనివాసులు, సుధాకర్, బాల రవి, సురేష్, నాగరాజు, శ్రీనివాసులు, తదితరులున్నారు.

గ్యాస్ ధరను తగ్గించాలని నిరసన

ప్రజాశక్తి-కావలి



సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తున్న మహిళలు

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని వైకుంఠపురం పెంకుల ఫ్యాక్టరీ రోడ్డు వద్ద బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో మహిళలు ఆందోళన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక గ్యాస్ సిలిండర్‌కు రూ.50 పెంచి, ప్రజలపై భారాన్ని వేసిందని, మూడవ సారి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో విఫలమైందని ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, పేదలకు జీరో అకౌంట్‌లో రూ.15 లక్షల ఇంకా మరికొన్ని హామీలు అమలు చేయలేదని ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా పెరిగిన ధరలు అదుపు చేయకుండా ఇప్పటికే పేదలు ఆర్థిక పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. మళ్లీ ఇప్పుడు గ్యాస్ రూ.50 పెంచి నందువల్ల ఒక సిలిండర్ రేటు రూ.950 నుండి రూ.1000 వరకు డెలివరీ ఛార్జీలతో పడుతుందన్నారు. పేదలు మోయలేని భారమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేస్తూ ఇప్పటికే ప్రజలపై రకరకాల ఛార్జీల పేర్లతో భారాలు మోపిందన్నారు. పెరిగిన గ్యాస్ ధరను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాలను కూడా అమలు చేయాలని పెరిగిన కరెంటు ఛార్జీలు, ఇంటి పన్నులు, నీటి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, నాయకులు రమణయ్య, బంగారయ్య, శైలజ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వలంటీర్ల హామీలు నెరవేర్చాలి

ప్రజాశక్తి-కావలి

ఇంటింటికి ప్రభుత్వ పథకాలను అందించి రూ.5వేల జీతానికే పనిచేసిన వలంటీర్ల కష్టాన్ని గుర్తుపెట్టుకుని, వారిని తమ కూటమి ప్రభుత్వం వచ్చాక అధికారికంగా మరలా విధుల్లోకి తీసుకుని నెల జీతాన్ని రూ.10వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని మహిళా సామాజిక కార్యకర్త చాకలికొండ శారద వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హామీ ఇచ్చి మరిచిన డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ అసలు వలంటీర్ వ్యవస్థ పైనే పిడుగు పడేలా వలంటీర్లను అధికారికంగా నియమించలేదని, అధికారిక జిఒలు లేవని సిఎం, మంత్రి లోకేష్ కూడా చెప్పారని, అందుకే ఏమీ చేయలేదనడం సరికాదన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగుడ మండలం కురిడిలో జరిగిన రచ్చబండలో తనను కలసి ఎన్నికల హామీ గురించి గుర్తుచేసిన వలంటీర్లతో అనడం అన్యాయమన్నారు. సూపర్ సిక్స్ తోపాటు వలంటీర్లను మళ్లీ విధుల్లోకి తీసుకుని వారి జీతాన్ని రూ.వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఏదైనా ఆ సమయంలో జిఒలు లేకుండా ఏ కార్యక్రమం చేపట్టదని, ఇది ప్రజలెరుగని నిజం కాదన్నారు. గత ప్రభుత్వం వలంటీర్లను జిఒల ద్వారానే నియమించి, జిఒల ద్వారానే నెలసరి జీతాలు చెల్లించేదన్నారు. ఈ విషయం ఎన్నికల ప్రచారంలో హామీలు ఇచ్చిన డిప్యూటీ సిఎంకు బాగా తెలిసిందేనన్నారు. ముఖ్యమంత్రి చొరవ తీసుకుని ఇకనైనా వలంటీర్లను విధుల్లోకి తీసుకుని ప్రజాభిమానం పొందాలన్నారు.

25నుంచి ఎస్‌ఎఫ్ఐ
విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వేణు

ఇందుకూరుపేటలో 25, 26, 27 తేదీలలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, ఈ క్లాసులు విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకునేందుకు ఉపయోగపడతాయని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం బుధవారం మండలంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను నరేంద్ర పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ అభ్యుదయ భావాలకు ప్రతీకగా విద్యార్థుల హక్కులు కాపాడేందుకు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. అయితే ప్రస్తుతం విద్యా విధానంలో అనేక మార్పులు జరుగుతున్నాయని అలాగే విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థులకు ఉన్నత విద్య అందాలని ప్రతిఒక్క విద్యార్థి కూడా కచ్చితంగా చదువుకోవాలని విద్యా హక్కు చట్టాన్ని ప్రతిఒక్క విద్యార్థి కూడా ఉపయోగించుకోవాలని కోరారు. విద్యార్థులందరూ కూడా ఈ ఎస్‌ఎఫ్‌ఐ నిర్వహించే విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల బాధ్యులు మైపాటి కోటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రైవర్‌పై దాడి

ప్రజాశక్తి-వరికుంటపాడు

ప్రకాశం జిల్లా పామూరులోని ఓ ప్రయివేటు స్కూల్‌కు సంబంధించిన బస్ డ్రైవర్‌పై పలువురు దాడిన చేసిన ఘటన బుధవారం మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. డ్రైవర్ అంజాద్ తన చెల్లెలను ప్రకాశం జిల్లా కనిగిరి మండలంలోని శంఖవరం గ్రామంలోని వ్యక్తికిచ్చి వివాహం చేశారు. ఈ నేపథ్యంలో భార్యభర్తలకు కొద్దిపాటి గొడవలు రావడంతో అంజాద్ వెళ్లి తన బావ హసన్‌ను మందలించాడు. దానిని మనసులో పెట్టుకున్న హసన్ బుధవారం తన స్నేహితులు ముగ్గురితో వెళ్లి మొత్తం నలుగురు కలిసి డ్రైవర్ అంజాద్‌పై దాడి చేశారు. స్థానికులు అడ్డగించిన పోలీసులకు సమాచారం అందించారు. ఇది కేవలం కుటుంబ కక్షల నేపథ్యంలో జరిగిన ఘటన అని కేసు నమోదు చేశామన్నారు.

కలిగిరిలో నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-కలిగిరి



పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతికి మండలంలోని పాస్టర్లు, క్రైస్తవులు బుధవారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. పాస్టర్ ప్రవీణ్ పగడాల కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలని కోరారు అనంతరం తహశీల్దార్ వారి కార్యాలయంలో వినతిపత్రం అందించి ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

మినీగోకులంలో పరిశీలన

ప్రజాశక్తి-సీతారాంపురం



మండలం లోని పాంగ్రంటి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన మినీ గోకులం షెడ్ల నిర్మాణం పనులను ఎపిఒ శ్యామల బుధవారం పరిశీలించారు. పాడి పశువుల పెంపకానికి అణువుగా మినీ గోకుల షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. షెడ్ల నిర్మాణానికి రాయితీలిచ్చి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు రైతులు త్వరగా మినీ గోకులాల షెడ్యూల్ నిర్మించుకోవాలని కోరారు. ఆమెవెంట క్షేత్ర సహాయకులు బుజ్జి పాల్గొన్నారు.



ఎంఎల్‌సి బీద రవిచంద్రకు సన్మానం చేస్తున్న మంత్రులు, ఎంఎల్ఏ

ఎంఎల్‌సి బీద రవిచంద్రకు సన్మానం

ప్రజాశక్తి-కావలి

టిడిపి నేత బీద రవిచంద్ర రెండోసారి ఎంఎల్‌సి అయ్యాక మొదటిసారి కావలికి రావడంతో కావలి పసుపు మయంగా మారింది. ఎంఎల్ఏ కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎంఎల్‌సి బీద రవిచంద్రకు మంగళవారం రాత్రి కావలిలో పౌరసన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు బిసి జనార్దన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్ విచ్చేసి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక యానాదిశెట్టి విగ్రహం వద్ద నుంచి ఐ లవ్ కావలి సెల్ఫీ పాయింట్ వరకు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు నడుమ కావలి ట్రంక్ రోడ్డులో అడుగడుగునా ప్రజలు పూలవర్షం కురిపిస్తూ అభిమానుల కోలాహలం మధ్య ఎంఎల్‌సి బీద రవిచంద్ర ర్యాలీ కొనసాగింది. అభిమానులు అడుగడుగున క్రేన్ సహాయంతో వినూత్న రీతిలో గజమాలలు, ఫైనాపిల్ మాలలు వేస్తూ, బీద రవిచంద్ర పై అభిమానం చాటు కున్నారు. అనంతరం ఐ లవ్ కావలి సెల్ఫీ పాయింట్ వద్ద జరిగిన బహిరంగ సభలో అర్చకులు,పాస్టర్లు, ముస్లిం (మూడు మతాల) పెద్దలతో ప్రార్థనలు, పూజలు నిర్వహించారు. ఎంఎల్ఏ కావ్య కృష్ణారెడ్డి, మంత్రులు బిసి జనార్దన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్‌లు ఎంఎల్‌సి బీద రవిచంద్రకు శాలువా కప్పి, పండ్లను అందజేసి పౌర సన్మాన చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్, భారీగా కూటమి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

మహిళా చైతన్యంతోనే కుటుంబ వికాసం

ప్రజాశక్తి-కావలి



కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభిస్తున్న ఎంఎల్ఏ క్రిష్ణారెడ్డి

కుటుంబంలోని మహిళలు చైతన్య వంతులైన పుడే కుటుంబాలు ఆర్థికంగా వికసిస్తాయని కావలి ఎంఎల్ఏ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. బుధవారం కావలి పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని, కుటుంబాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. కుట్టు మిషన్ ద్వారా ఇంట్లోనే ఉంటూ ఉపాధి పొందవచ్చుని, నెలకు రూ.15వేలు పైన సంపాదించు కోవచ్చన్నారు. కావలి వస్త్ర వ్యాపారానికి ప్రసిద్ధి అని, ఉపాధి నిత్యం లభిస్తూ ఉంటుందని తెలిపారు. దుస్తులు కుట్టడం అనేది ఒక కళ అని, దానిని చిన్న చూపు చూడవద్దని తెలిపారు. మూడు నెలలు శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం కుట్టు మిషన్లు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, బిసి కార్పొరేషన్ ఈడీ నిర్మలా దేవి, కో-ఆర్డినేటర్ ఎన్.పద్మ, ఎంఇఒ గోవిందయ్య, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, నాయకులు నాయుడు రాంప్రసాద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలి

ప్రజాశక్తి-కావలి



సమాజంలో మహిళలు సమతుల్య మైన ఆహారాన్ని భుజించి, ఆరోగ్యంగా జీవించాలని కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని కచేరి మిట్ట అంగన్‌వాడీ కేంద్రాల సముదాయంలో గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య పోషక ఆహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు వెయ్యి రోజులు మంచి సమతుల్యమైన ఆహారాన్ని విటమిన్స్ మినరల్స్ మాంసపు కృతులు, పాలు, గుడ్లు తీసుకుని వ్యాధి నిరోధక శక్తి పెంచుకుని తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఎదగాలని కోరారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ సుహాసిని మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణులు కేంద్రంలో ఇస్తున్న పోషకాహారాన్ని వారే భుజించి ఆరోగ్యంగా బిడ్డకు జన్మనివ్వాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు శాంతి, ప్రసన్నకుమారి, విజయలక్ష్మి, మహిళా పోలీస్ యశోద గర్భిణులు పాల్గొన్నారు.

'ప్రపంచ ఓరల్ హెల్త్ డే'

ప్రజాశక్తి-కోవూరు



కోవూరు లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఓరల్ హెల్త్ డే మాసోత్సవాలను పురస్కరించుకుని బుధవారం సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ వైద్యాధికారుల ఆధ్వర్యంలో ప్రపంచ ఓరల్ హెల్త్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్య నిపుణులు డాక్టర్ జ్యోతి ప్రభ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నోటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా పొగాకు, పాన్, వంటి వాటి జోలికి పోకుండా ఉండాలన్నారు. వీటి వలన వివిధ రకాల నోటి కేన్సర్లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ దంత వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. నోటి ఆరోగ్యమే దేహ ఆరోగ్యమని, దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్‌సి వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, హెడ్ నర్సు, తదితరులు పాల్గొన్నారు.

రామిరెడ్డి అవినీతిని బయటపెడతాం..

- మహా జనసైన్యం అధ్యక్షులు చేవూరు సురేంద్ర హెచ్చరిక

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న నాయకులు

కావలి మాజీ ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆయన అనుచరులు సోషల్ మీడియాలో చేస్తున్న అవాస్తవ ప్రచారాలను మానుకోవాలని, లేని పక్షంలో వారి అవినీతి బాగోతాన్ని ఆధారాలతో సహా బయటపెట్టి తగిన గుణపాఠం చెబుతామని మహా జనసైన్యం అధ్యక్షులు చేవూరు సురేంద్ర హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని స్థానిక "జర్నలిస్ట్ క్లబ్"లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదని సురేంద్ర హితవు పలికారు. గత ప్రభుత్వ హయాంలో మీరు చేసిన అవినీతి భాగోతాలు పుంఖాను పుంఖాలుగా ఉన్నాయని తెలిపారు. స్థలాలు లాక్కొని, అక్రమంగా లేఅవుట్లు వేయడం, ఇసుక మాఫియా వంటి వ్యవహారాలు ప్రజలందరికీ తెలుసు అని తెలిపారు. వాటిని ఆధారాలతో సహా బయటపెట్టాల్సి వస్తుందని ఏదైనా ఉంటే నేరుగా అడగాలి తప్ప, ఇలా అసత్య ప్రచారాలు చేయడం సరికాదన్నారు. ప్రస్తుత ఎంఎల్ఏ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, తుమ్మలపెంట రోడ్డు, కావలి, అల్లూరు, బోగోలు, దగదర్తి మండలాల్లోని వివిధ రోడ్లను అభివృద్ధి పరిచారని సురేంద్ర తెలిపారు. కావలి అభివృద్ధి సంకల్పంతో పనిచేస్తున్న ఏకైక నాయకుడు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి మాత్రమే," అని ఆయన కొనియాడారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటను నిలబెట్టు కుంటూ లంచాలకు, అవినీతికి తావులేకుండా కృష్ణారెడ్డి పాలన సాగిస్తున్నారని సురేంద్ర పేర్కొన్నారు. రెండు దఫాలు ఎంఎల్ఏగా పనిచేసిన రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆయన అనుచరులు ఇప్పుడు సోషల్ మీడియాలో కృష్ణారెడ్డిపై, ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. "ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కావలి అల్లకల్లోలంగా మారిందని, ఇసుక, ల్యాండ్ మాఫియాలు పెరిగిపోయాయని, రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఫేస్‌బుక్‌లో పోస్టులు పెడుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇది సిగ్గుచేటు," అని విమర్శించారు. గతంలో రామిరెడ్డి హయాంలో ఇసుకను ఎలా దోచుకున్నారో, జగనన్న లేఅవుట్లలో ఎలాంటి అక్రమాలు జరిగాయో తమ వద్ద ఆధారాలున్నాయని, రైతులను బెదిరించి భూములు ఎలా లాక్కున్నారో కూడా తెలుసని సురేంద్ర అన్నారు. సమావేశంలో మహా జనసైన్యం నాయకులు కత్తి లక్ష్మణ్, చేవూరి జగత్ జీవన్‌రామ్, చేవూరి మదన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిసిరోడ్డు నిర్మాణంపై అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి



మండల పరిధి లోని సున్నంవారి చింతలలో బుధ వారం సిమెంట్ రోడ్డుకు మండల అధ్యక్షులు సిహెచ్ బయన్న ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బుధవారం యువత స్థానికులు మాట్లాడుతూ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ బయన్న సీసీ రోడ్ పనులను పూజలు చేసి శంకుస్థాపన చేయడం సంతోసదయకమన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురు చూస్తూ, నడవడానికి కూడా చాలా ఇబ్బందిగా వుండే రోడ్డు ఈరోజు ఎంఎల్ఏ చొరవతో సీసీ రోడ్ మంజూరు చేపించి రోడ్ వేయించడం చాలా ఆనందంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. అభివృద్ధి పనులు చేయాలంటే తెలుగుదేశం పార్టీకి సాధ్యం అని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాకర్లకు మండల కన్వీనర్ బయన్నకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. కార్యక్రమంలో ఆలా రమేష్, రవి, కొండయ్య పాల్గొన్నారు.

25న బహిరంగ వేలం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

కనిగిరి- దువ్వూరు రిజర్వాయర్‌లో చేపలు పట్టుకునేందుకు 25వ తేదీన బహిరంగ వేలం పాటను నిర్వహించినట్లు మత్స్యశాఖ అధికారి పొట్టయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం మండలం ఎంపీడీవో కార్యాలయంలో మత్స్యశాఖ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు 25వ తేదీన కేడి రిజర్వాయర్‌కు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందన్నారు. దానిని ఆయా మండల ప్రజలు, నాయకులు ఆసక్తి ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



'ఉపాధి' పనులు కల్పించాలి

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలో ఉపాధి కూలీలందరికీ పనులను కల్పించాలని ఎపిఒ శ్యామలాదేవి పేర్కొన్నారు. ప్రతి బుధవారం సాధారణంగా నిర్వహిస్తున్న ఉపాధి హామీ సమావేశంలో సిబ్బందితో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపడుతున్న పనులలో ఉపాధి కూలీల సంఖ్య పెంచేలా క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాలలోని కూలీలకు అవగాహన కల్పించాలని, వేసవి దృష్ట్యా ఉపాధి పనులను ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా వేసవి దృష్ట్యా నీడ, తాగునీరు, ప్రథమ చికిత్స పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతికూలికి గరిష్టంగా వేతనం అందేలా చేయాలన్నారు. కార్యక్రమంలో టిఎలు మురళి, రంగనాథ్, కంప్యూటర్ ఆపరేటర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంఇఒ తనిఖీ

ప్రజాశక్తి - ఉదయగిరి



మాట్లాడుతున్న ఎంఇఒ మస్తాన్‌వలీ

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్థానిక నార్త్ పాఠశాలను బుధవారం ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలీ తనిఖీ చేశారు. అనంతరం విద్యాశాఖ అధికారి నవోదయ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థిని అభినందించి ఎస్సే-2 పరీక్షలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజు లైబ్రరీ బుక్స్, పిక్టోరియల్ డిక్షనరీలు అందజేసి వారు పూర్తి అవగాహనతో ఏకాగ్రతతో చదివేటట్లు చూడాలని, 20వ తేదీ తరువాత ప్రతిరోజు ప్రతి పాఠశాల సిబ్బంది ఎన్రోల్మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తూ తమ క్యాచ్మెంట్ పరిధిలోని 5 సంవత్సరాల నిండిన ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా తల్లిదండ్రులకు ప్రభుత్వం అందజేస్తున్న సివి రామన్ విద్యార్థుల కిట్స్, తల్లికి వందనం, నాణ్యత గల మధ్యాహ్న భోజనం, హామీతో కూడిన నాణ్యమైన విద్య లాంటి పథకాలను తెలియజేయాలన్నారు. వేసవి సెలవులలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రతిరోజు విద్యార్థులకు తెలియజేస్తూ చల్లని మంచినీటి సదుపాయం కల్పించాలని తెలిపారు.

CHANGE OF NAME

I, PEMU GITHA (Old Name), C/o PEMMU BHASKAR REDDY Residing at 3/4/4/222, Panta Street, Near East High School, Atmakur(M), SPSR Nellore Dt, AP-524322. Here by declare that I have changed my name as

PEMMU GEETHA

(New Name)
C/o.PEMMU BHASKAR REDDY.
Hence forth I will be known as
PEMMU GEETHA